# CHEMISTRY - GENE DIET (2022 - 20230

సాక్షి

చాపర్తి కుమార్, మంద వెంకటస్వామి పాల్గొన్నారు.

తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఆహారంతోనే రోగ నిరోధక శక్తి



రాజేందర్‌రావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ బాలభాస్కర్ తదితరులు

చార్మినార్: ప్రజలు తినే ఆహారం, జన్యువుల పరస్పరాగతంతోనే జన్యు మార్పులు ఏర్పడి స్థూల కాయానికి దారితీస్తుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషియన్ (ఎన్ఐఎన్) శాస్త్రవేత్త డాక్టర్ రాజేందర్‌రావు అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాలలో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాలభాస్కర్, రసాయనశాఖ అధిపతి డాక్టర్ ఏలూరి యాదయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఉపన్యాస కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థూలకాయంతో అంతర్గత అవయవాలు పనిచేయకపోవడంతో కేన్సర్, డయాబెటిస్ తదితర వ్యాధులకు దారితీసి మానవ మనుగడకు ముప్పుగా మారుతుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ్‌దత్ శుక్లా మాట్లాడుతూ.. పండ్లు తినడం, ఉత్సాహంగా ఉండడంతోనే రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.దయానంద్, ఎ.వసంత, బుసి అనిల్‌కుమార్, శ్రీదేవి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ పర్వతాలు, డాక్టర్ తిరుపతి, సి.విద్య తదితరులు పాల్గొన్నారు.

Date: 21/02/2023, Edition: Hyderabad(Charminar), Page: 9
Source : https://epaper.sakshi.com/

## ఆహార అలవాట్లపై అవగాహన



శాస్త్రవేత్త రాజేంద్రరావును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్, ఉపాధ్యాయులు

చార్మినార్, ఫిబ్రవరి 20 : ఆహార అలవాట్లు, ఊబకాయంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలభాస్కర్ తెలిపారు. మూడు రోజుల పాటు సిటీ కాలేజీలో వివిధ రంగాల శాస్త్రవేత్తలతో ఏర్పాటు చేసిన ఉపన్యాస కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కొనసాగిన మొదటిరోజు కార్యక్రమంలో స్థూలకాయం ఏర్పడే అంశాలపై చర్చించారు. స్థూలకాయంతో అంతర్గత అవయవాల పనితీరులో మార్పులు చోటు చేసుకుంటాయని హెచ్చరించారు. ఆహార నియమాలు, శారీరక వ్యాయమాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విప్లవ్ దత్‌శుక్లా, దయానంద్, వసంత, అనిల్‌కుమార్, శ్రీదేవి, భాస్కర్, పార్వతి, తిరుపతి, సీహెచ్ విద్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జన్యు ఆహారంపై సదస్సు



**దిశ, చార్మినార్:** ప్రపంచ జనాభాలో 30శాతం మంది స్థూలకాయంతో బాధపడుతున్నారని, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే మానవ మనుగడకు ముప్పుగా మారనుందని శాస్త్రవేత్త డాక్టర్ రాజేందర్‌రావు హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వ సిటీ కళాశాల, రసాయ శాఖల ఆధ్వర్యంలో జన్యు ఆహారం, స్థూలకాయం అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్యతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజలు తినే ఆహారం, జన్యువుల పరాస్పరాగతం వలన జన్యుమార్పులు ఏర్పడి స్థూలకాయానికి దారి తీస్తుందని, ఈ స్థూల కాయం వలన అంతర్గత అవయవాలు పనిచేయకపోవడం వలన క్యాన్సర్, డయాబెటిస్ మొదలైన అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. తినే ఆహారం అనుసరించి మనిషి ఉనికి ఉంటుందన్నారు. వివిధ రకాల పండ్లు తినడం ఉత్సాహంగా ఉండడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలభాస్కర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విప్లవ దత్ శుక్లా, డాక్టర్ దయానంద్, వసంత, అనిల్‌కుమార్, శ్రీదేవి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ పర్వతాలు, డాక్టర్ తిరుపతి, విద్య పాల్గొన్నారు.

దిశ Tue, 21 February 2023
https://epaper.dishadaily.com/c/71737748